# Official Spokesperson's response to media queries regarding the agreement between the parties to the Yemeni conflict

June 03, 2022

# యెమెన్ వివాదానికి సంబంధించిన పార్టీల మధ్య ఒప్పందం గురించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జూన్ 03, 2022

**యెమెన్ వివాదానికి సంబంధించిన పార్టీల మధ్య ఒప్పందం గురించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

"యెమెన్ వివాదానికి సంబంధించి ప్రస్తుత సంధిని మరో రెండు నెలల పాటు పునరుద్ధరించేందుకు ఆయా పార్టీల మధ్య కుదిరిన ఒప్పందాన్ని మేము స్వాగతిస్తున్నాం. ఈ పరిణామం, అలాగే గడిచిన రెండు నెలల్లో కాల్పుల విరమణ సందర్భంగా యెమెన్‌లో హింస తగ్గుముఖం పట్టడంతో పాటు ఈ వివాదానికి సంబంధించిన పార్టీల మధ్య ఐక్యరాజ్యసమితి (యూఎన్) ఆధ్వర్యంలో మొట్టమొదటి ముఖాముఖి సమావేశాన్ని మేము ప్రోత్సహిస్తున్నాం. యెమెన్‌లో వివాదానికి అంతం పలికేందుకు అలాగే శాంతి, భద్రత ఇంకా సుస్థిరతలను పునరుద్ధరించేందుకు ఆయా పక్షాల మధ్య మరింతగా రాజకీయపరమైన చర్చలకు ఈ పరిమాణామాలు దోహదం చేస్తాయని మేము విశ్వసిస్తున్నాం."

**న్యూఢిల్లీ**
**జూన్ 03, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.